జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, మే 2, 2026 పేజీలు :8







# 6 వేల యువతకు ఆశల దారులు

## మెగా జాబ్ మేళాతో ఉద్యోగాల పండుగ



**మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో):** విద్య రంగాన్ని పటిష్టం చేస్తూ యువతకు విస్తృత ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో రాష్ట్రం, జిల్లా నుండి 105 కంపెనీలు పాల్గొని సుమారు 3,500 ఉద్యోగ అవకాశాలను అందుబాటులో ఉంచగా, దాదాపు 6,000 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాల కోసం మెస్, ఇతర ఛార్జీలను పెంచి నాణ్యమైన విద్య అందిస్తున్నామని వివరించారు.
గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పునఃప్రారంభించి

# సౌర శక్తితో స్వయం సమృద్ధి వైపు

## పొన్నకల్‌లో 4.8 మెగావాట్ల ప్లాంట్ ప్రారంభం



# లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ మే1**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
పట్టణంలోని పేదలకు గృహ వసతి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం

# కార్మికుల కృషితోనే అభివృద్ధి

## మేడే వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా



**గద్వాల మే 01(ప్రజా జ్యోతి ప్రతినిధి)** :సంఘటిత,అసంఘటిత కార్మికుల కృషితోనే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందని,వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా శుక్రవారం గద్వాల ఐడీఓసి సమావేశ మందిరంలో కార్మిక,ఉపాధి,శిక్షణ,కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ,సమాజ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని,వారి హక్కులను కాపాడేందుకు ప్రతి ఏడాది మే 1న కార్మిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్మిక శాఖ అందించే లేబర్ కార్డులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,వాటిని రెన్యువల్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ పథకాల

# 6 వేల యువతకు ఆశల దారులు

సుమారు 25 వేల మందికి ప్రయోజనం కల్పించామని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 1.30 కోట్ల మంది యువత ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నారని, 2,200 ప్రైవేట్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

సెట్విన్, టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షణలు అందిస్తూ యువతను ఉద్యోగయోగ్యులుగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన ఈ మేళాలో 105 కంపెనీలు పాల్గొని ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాయని చెప్పారు. ఉమ్మడి జిల్లా నుంచి 24,680 మంది ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

నైపుణ్యాలే విజయానికి కీలకం: యెన్నం శ్రీనివాస్ రెడ్డి

డిగ్రీ సర్టిఫికెట్లు మాత్రమే కాకుండా ప్రొఫెషనల్ నైపుణ్యాలు కూడా అవసరమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టెక్నాలజీ పరిజ్ఞానం, ప్రాక్టికల్ అనుభవం ఉద్యోగ సాధనలో కీలకమని పేర్కొన్నారు. మహిళల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, కంప్యూటర్, కోడింగ్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీషియన్ కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

భారీ అవకాశాలు: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా యూత్ సర్వీసెస్ థీమ్ కింద ఈ జాబ్ మేళా నిర్వహించడం మంచి నిర్ణయమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 వేల ఉద్యోగాలు కల్పించామని, ఈ మేళాలో సుమారు 100 కంపెనీలు పాల్గొని 3,500 ఉద్యోగాలు అందుబాటులో ఉంచాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేస్తామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ స్పందన

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఐటీ శాఖ, టాస్క్ సహకారంతో హైదరాబాద్‌తో పాటు స్థానిక కంపెనీలు పాల్గొనడం విశేషమన్నారు. 8వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారికి అవకాశాలు కల్పించామని, ఎంపికైన వారికి రూ. 20 వేల నుంచి రూ. 14 లక్షల వరకు వేతనాలు లభించే అవకాశముందని తెలిపారు.

నియామక పత్రాల పంపిణీ:

ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులకు మంత్రి వాకిటి శ్రీహరి నియామక పత్రాలు అందజేశారు. దేవరకద్రకు చెందిన గాయత్రి, జడ్చర్లకు చెందిన చంద్రకాంత్, నారాయణపేటకు చెందిన విష్ణుమూర్తి వంటి వారికి ఆకర్షణీయ ప్యాకేజీలతో ఉద్యోగాలు లభించాయి.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, వివిధ సంస్థల చైర్మన్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాబ్ మేళా విజయవంతం

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిల్పారామంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. 30 రిజిస్ట్రేషన్ డెస్కులు, 105 కంపెనీ స్టాళ్లు, క్యూ అర్ కోడ్ సౌకర్యం, త్రాగునీరు, మజ్జిగ పంపిణీ వంటి ఏర్పాట్లతో జాబ్ మేళా విజయవంతంగా కొనసాగింది.

# సౌర శక్తితో స్వయం సమృద్ధి వైపు

మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): పరిశ్రమలు, గృహ వినియోగానికి అవసరమైన విద్యుత్తు కోసం సౌర శక్తి ఉత్పత్తిని మరింతగా పెంచాల్సిన అవసరం ఉందని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎంపీ కుసుమ్ పథకం కింద మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని మూసాపేట మండలం పొన్నకల్ గ్రామంలో 4.8 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటిలో సౌర విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇందుకు అవసరమైన సహకారం లభిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యువత, నిరుద్యోగులు సౌర విద్యుత్ ఉత్పత్తి వైపు మొగ్గుచూపితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఉత్పత్తి చేసిన విద్యుత్తును గృహ అవసరాలు, వ్యవసాయ అవసరాలతో పాటు ప్రభుత్వం కూడా కొనుగోలు చేస్తుందని వివరించారు. నియోజకవర్గంలో ఇలాంటి యూనిట్ల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కృషితోనే అభివృద్ధి

ప్రభుత్వ పథకాల లాభాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష, లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా కార్మికులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యవసరమని, ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు సాంకేతిక శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో త్వరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని యువత ఉద్యోగ అవకాశాలను పొందాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం అంతర్జాతీయ వెబ్‌సైట్లలో నమోదు చేసుకొని భాషా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు ఉన్నవారే విజయవంతం అవుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి పొందే రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ ముద్రించిన పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, పరిశ్రమల యాజమాన్యాలకు అవార్డులు అందజేసి, కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధి రాజేందర్, సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డీఈవో విజయలక్ష్మి, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇతర అధికారులు, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలి

కింద నిర్మాణంలో ఉన్న యూనిట్ల పనుల స్థితిగతులను విభాగాల వారీగా కలెక్టర్ పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిపై హౌసింగ్ పిడి తో కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా పూర్తికాని పనులపై అధికారులను ప్రశ్నిస్తూ, ఆలస్యం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ….. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇళు సమయానికి అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కాంట్రాక్టర్ ఇటీవలే మరణించిన కారణంగా ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల ఏర్పాటు పనులను ఎలా పూర్తి చేయాలి అనే అంశంపై అధికారులకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆరు బ్లాకుల్లో నిర్మించిన 192 ఇండ్లును అన్ని అర్హతలు గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కలెక్టర్ అధికారులను ఆదేశించారు

జిల్లా కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మే డే కార్మిక వర్గానికి స్ఫూర్తి

నాగర్ కర్నూల్ మే 1

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మే డే ను ఘనంగా జరుపుకున్నారు, మే డే పతాకాన్ని ఎగురవేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ మాట్లాడుతూ మేడే అనేది ప్రపంచ కార్మిక వర్గానికి స్ఫూర్తి ప్రపంచంలోనే ఆనాడు వెట్టిచాకిరి బానిసత్వం ఫ్యూడల్ వ్యవస్థ ఉన్న రోజుల్లో అమెరికా దేశంలో చికాగో పట్టణంలో కార్మికులు కష్టజీవులు యంత్రాంగా పని చేసుకున్న రోజుల్లో మాకు ఒక పని సమయం కావాలని ఎనిమిది గంటల పని దినం కావాలని మేము భార్యా పిల్లల్ని కూడా చూసుకోలేని పరిస్థితి ఉన్నాయని ఆనాడు యజమాన్యానికి కార్మికులందరూ నోటీసులు ఇచ్చి మాకు కనీస వేతనం కావాలని డిమాండ్ చేస్తే అమెరికా ప్రభుత్వ ఒప్పుకోనందున కార్మికులు మొత్తం పరిశ్రమలు బంద్ పెట్టి రోడ్ల మీదకు వచ్చి లక్షలాదిమంది ఆందోళనకు దిగిన సందర్భంగా అమెరికా రాక్షస ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి కార్మికుల్ని లక్షలాదిమంది లత మార్చిన సంఘటన చికాగో నగరంలో జరిగింది ఆనాడు కార్మికులు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదం ఇస్తే ఈనాడు ఆనాటి ఎర్ర జెండా రక్త మడుగులో ఎగిరేసిన జెండానే ఈనాడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు కార్మికుల జెండా ఎర్రజెండా అని కొనియాడారు కార్మికులు వల్ల ఎనిమిది గంటల పని దినం ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు చేసి సాధించుకున్నారు నేడు భారతదేశంలో ఎనిమిది గంటల పని దినం 12 గంటల పని దినం కొరకు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం వచ్చినంక కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ విభజించి కార్మిక హక్కులను కలర్స్ ఉన్నాయి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో పెట్టుబడుదారి వ్యవస్థ కనుకూలంగా పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నాయి ఈ దేశంలో దాదాపు ప్రస్తుతం ఒక వంద 44 కోట్ల జనాభా ఉంటే కేవలం ఒక 30 మంది గుజరాత్లకే గులాబీ చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ని మించి ఇవాళ మన దేశాన్ని పాలన చేస్తున్న అని నిరుద్యోగం పెరిగిపోయింది కార్మికులకు పని దొరకని రోజులు వెలబడతావునే ఉద్యోగాలు లేదు ఉపాధి లేదు ఈ దేశంలో ఒక నరకయాదన్న కొనసాగిస్తున్నారు ఇలాంటి ఆనాటి రాక్షస అమెరికా ప్రభుత్వాన్ని తరిమికొట్టినట్టు నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని తరిమికొట్టటానికి మేడని స్ఫూర్తి తీసుకొని యువత కార్మికులు రైతులు మహిళలు మేధావులు అన్ని వర్గాల ప్రజలు బిజెపిని దేశం నుండి తరలించినప్పుడే ఈ దేశ సంపద పేదవాళ్లకు దక్కుతుందని ఈ దేశాన్ని కాపాడుకునే బాధ్యత మన కార్మికుల పైన ఉన్నదని యువత పైన ఉన్నదని ఏం బాల నరసింహ పిలుపునిచ్చారు,

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

### "కార్మికల శ్రమను గుర్తిద్దాం.. వారి శ్రమను గౌరవిద్దాం" – ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్

నారాయణపేట ప్రతినిధి మే 01 (ప్రజా జ్యోతి)

నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నారాయణపేట మున్సిపాలిటీ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ శ్రీ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి.సాయి మనోజ్ మాట్లాడుతూ ముందుగా ఇది కార్మికులందరి స్మారక దినం, వారి శ్రమకు గౌరవం ఇవ్వడానికి, వారి హక్కుల కోసం పోరాటం చేసిన వారిని గుర్తుచేసుకోవడానికి మే 1న మే డే జరుపుకుంటాం. కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి అన్నారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి, వారి హక్కుల కోసం మనం అందరం కష్టపడాలి, వారిని గౌరవించాలి. కార్మిక చట్టాల గురించి కార్మికుల బాగోగుల కోసమై ఉన్న సదుపాయాలు మరియు పథకాలు కార్మికుల కోసం చాలా చట్టాలు, హక్కులు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పీడనాన్ని, దోపిడీని నిషేధించే హక్కు, శ్రమ దోపిడీకి గురైన కార్మికుడికి రక్షణ కల్పించే హక్కు, రైట్ టు వర్క్ ఛాయిస్, వివక్ష నుంచి రక్షించే హక్కుతో పాటు సరైన పనికి సరైన వేతన చట్టమే కాకుండా ఇంకా అనేక చట్టాలు ఉన్నాయని, ఆయా చట్టాలు హక్కుల పట్ల కార్మికులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆయా చట్టాలు, హక్కులు గుర్తింపు లేని కార్మిక సంఘాలకు కూడా వర్తిస్తాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం సమాజంలో శ్రామిక వర్గాలైన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చడానికి ఏమైతే చట్టాలు




ఉన్నాయో వాటి గురించి వివరించడం జరిగింది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం, ప్రపంచంలో ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని ఈ సందర్భంగా తెలియజేసారు. అదేవిధంగా ఈ సందర్భంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్ మాట్లాడుతూ న్యాయ సలహాల కోసము జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి ఎటువంటి న్యాయ సమస్య ఉన్న దానికి తగిన పరిష్కారము గాని సలహా గాని పొందవచ్చని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మంజుల (వైస్ ఛైర్పర్సన్), మొహమ్మద్ అజీమ్ (మేనేజర్), బి.బలరాం (సిఐటియు డిస్ట్రిక్ట్ సెక్రటరీ) నందీశ్వర్ (హెడ్ కానిస్టేబుల్) మున్సిపాలిటీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 140 వ మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం

**నారాయణపేట ప్రతినిధి మే 01 (ప్రజా జ్యోతి)**

ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో మేడే సందర్భంగా 140 వ మే డే సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు హన్మంతు సిఐటియు జెండాను ఆవిష్కరించగా ముఖ్య అతిధులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి లిబండమీధి బలరామ్ హజరై ప్రసంగిన్చారు కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి న గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను ని సిగ్గుగా అమలు చేస్తున్నది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 100 సంవత్సరాల క్రితం నుండి బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కలిపి వేసి 4 లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెస్తూ కార్మిక వర్గానికి సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితమై హక్కు కనీస వేతనం అడిగే హక్కు పిఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు నోచుకోకుండా కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక కార్మిక వర్గం ఐక్యతగా పోరాడాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని దేశంలో సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని




దినానికై ఉవ్వెత్తున కార్మిక వర్గం పోరాటం చేసి రక్త తర్పణంలో రక్తంలో తడిసిన గుడ్డని ఎర్రజండగా మే డే జెండా ఎగరడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సరళీకరణ నూతన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు మజర్ సోఫీ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు జెగిరామ్ హన్మంతు, కోశాధికారి కె సాయిలు నారాయణపేట జిల్లా తుఫాన్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు జిల్లా కార్యదర్శి బాలకృష్ణ,రాజు శ్రీకాంత్, సతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## గద్వాల ఎల్ఐసి బ్రాంచ్‌లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

గద్వాల (ప్రజా జ్యోతి)మే 01: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎల్ఐసి బ్రాంచ్ వారు మే డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్‌లో పనిచేస్తున్న కార్మికులు కలిసి మే డే జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి భంగి రంగారావు మాట్లాడుతూ,మే డే స్ఫూర్తి నేటి వాస్తవాలు మరియు పోరాట అవసరం అనే అంశంపై ప్రసంగించారు.సుమారు 140 ఏళ్ల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల కోసం చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోయాయని, అయితే అదే హక్కుల కోసం నేడు మళ్లీ కార్మికులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితులు ఏర్పడటంఆందోళనకరమనితెలిపారు.పెట్టుబడిదారులు మరింత బలపడుతుండగా, కార్మిక వర్గం బలహీనపడే ప్రమాదం ఉందని,కార్మికులు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.కనీస వేతనం రూ.18,000,రోజుకు 8 గంటల పని వంటి ప్రాథమిక హక్కులు కూడా పూర్తిగా అమలు కావడం లేదని అన్నారు.

దేశవ్యాప్తంగా కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పెరుగుతున్నాయని, కార్మికులకు సరైన వేతనాలు,భద్రతా సదుపాయాలు,నియామక పత్రాలు లేకపోవడం తీవ్ర సమస్యగా మారిందని రంగారావు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు సూరజ్, మల్లికార్జున్,కిషోర్, సుదర్శన్,శెట్టి,అన్వర్, నరేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్‌టీయూ జెండా ఆవిష్కరణ





**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా బీఆర్ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జరిగిన ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కార్మికుల త్యాగం అమూల్యమని మే డే స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలవాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.ఆర్టీసీ కార్మికులకు జీతభత్యాల పెంపు,ఆరోగ్య బీమా, ఆటో డ్రైవర్లు మరియు అసంఘటిత కార్మికులకు ఆర్థిక సాయం,సంక్షేమ బోర్డుల ద్వారా భరోసా కల్పించామని వివరించారు.కార్మికుల హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని,మే డే స్ఫూర్తితో ఐక్యత, సమానత్వం కోసం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శ్రమజీవులే అభివృద్ధికి పునాది అని,దేశ-రాష్ట్ర ప్రగతిలో వారి పాత్ర అత్యంత కీలకమని రాష్ట్రంలోని కార్మికులందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్,నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఆతుకూరి రెహమాన్, కౌన్సిలర్ చంటన్న, కురవ పల్లయ్య,మోనేష్ మరోజు,గంజిపేట రాజు, ఈశ్వర్,శేఖర్ నాయుడు,తిరుమలేష్, రాముడు,శ్రీరాములు, డ్యామ్ శ్రీను,కృష్ణ, రజిని బాబు,నరసింహులు, వెంకటేష్,ప్రవీణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం

గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించారు.

కార్మికుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో మల్టీపర్పస్ ట్రేడ్ యూనియన్ కమ్యూనిటీ హాల్ మరియు కార్యాలయాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.రూ.50 లక్షలతో పనులు ప్రారంభించి,అదనంగా రూ.2 కోట్లు కేటాయించి రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ ప్రపంచ నిర్మాణం కార్మికుల చెమట చుక్కతోనే సాధ్యమైంది.వారి త్యాగం వెలకట్టలేనిది అని కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.కార్మిక సంఘాలకు సమావేశాలు నిర్వహించేందుకు ప్రత్యేక స్థలం అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, ప్రజాప్రతినిధులు,కార్మిక నాయకులు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మేడే వేడుకల్లో కార్మిక హక్కుల పరిరక్షణపై నేతల ఆందోళన

**వడ్డేపల్లి మే 01(ప్రజా జ్యోతి):**
మేడే సందర్భంగా శుక్రవారం శాంతినగర్ పట్టణంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు కే.రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాల వల్ల కార్మికులు,రైతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని,దేశం సంక్షోభ దిశగా వెళ్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలు క్రమంగా మూతపడుతూ ఉండటంతో కార్మికులకు కనీస ఉపాధి, విద్య,వైద్య సదుపాయాలు దూరమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.అలాగే వడ్డేపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ. పరంజ్యోతి మాట్లాడుతూ,మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు జీతాలు ప్రభుత్వం నేరుగా చెల్లించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్.విజయ్ కుమార్,సిఐటియు మున్సిపాలిటీ జిల్లా అధ్యక్షుడు ఏ.సంజీవరాజు,వడ్డేపల్లి మండల సిఐటియు మున్సిపాలిటీ అధ్యక్షుడు



శివన్న,ఉపాధ్యక్షుడు మధు,హమాలి యూనియన్ మాజీ నాయకుడు ఎన్.భీమన్న,యూనియన్ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేద్దాం:ఐఎఫ్‌టీయూ పిలుపు

**మల్దకల్ మే 01(ప్రజా జ్యోతి):**
చికాగో అమరవీరుల త్యాగస్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకొని కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు.140వ,మేడే సందర్భంగా గద్వాల్ జిల్లా ఐఎఫ్‌టీయూ కమిటీ ఆధ్వర్యంలో మల్దకల్ మండలంలోని ఎల్కూర్ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఆర్.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం అనంతరం కార్యాలయంలో మేడే సభ జరిగింది.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలింపాషా మాట్లాడుతూ,1886 మే 1న అమెరికాలోని చికాగోలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు.ఆందోళనలపై కాల్పులు జరిపి అనేక మంది కార్మికులను హతమార్చారని,నాయకులను ఉరితీసి జైలు శిక్షలు విధించారని పేర్కొన్నారు.కార్మికుల త్యాగాలతోనే హక్కులు సాధ్యమయ్యాయని తెలిపారు.ప్రస్తుతం 8 గంటల పని దినం అమలు చేయాలని,కనీస వేతనం రూ.30 వేలు కల్పించాలని,పని ప్రదేశాల్లో భద్రతను పెంచాలని,కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్,స్కీం కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్స్ అమలుతో యూనియన్ల ఏర్పాటు చేయడం,సమ్మెలు చేయడం కష్టమవుతోందని, పని గంటలు 10-12 గంటలకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్



ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు కార్మికులను బానిసలుగా మార్చుతున్నాయని విమర్శించారు.లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్కూర్ గ్రామ సర్పంచ్ పి.వినోద్,నాయకులు ఆంజనేయులు,శ్యామసుందర్,పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య,ఐఎఫ్‌టీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షుడు ఆంజనేయులు,
ఆర్.ప్రసాద్,లక్ష్మన్న,బీసన్న,లేమన్న,రవి,రమేష్,జక్కారయ్య,ఆర్.రాజు,ఇబ్రాహిల్, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.

# మహిళల భద్రతకు షీ టీమ్స్ కట్టుదిట్టమైన చర్యలు

## ఏప్రిల్‌లో పలు కేసుల్లో కీలక పురోగతి

**మహబూబ్‌నగర్, మే 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఏప్రిల్ నెలలో షీ టీమ్స్ ద్వారా విద్యాసంస్థలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు మరియు రద్దీ ప్రాంతాల్లో నిరంతర నిఘా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కాలంలో వచ్చిన 18 ఫిర్యాదులపై స్పందించిన పోలీసులు, 2 కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించగా, 5 కేసుల్లో రెడ్ హ్యాండెడ్‌గా నిందితులను పట్టుకున్నారు. మరో 8 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 3 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదనంగా 23 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 80 హాట్‌స్పాట్ ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.
మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైన సందర్భాల్లో వెంటనే డయల్-100 లేదా షీ టీమ్ నెంబర్ 8712659365 కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ హామీ ఇచ్చారు. ఇక మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం కూడా ఏప్రిల్‌లో చురుకైన చర్యలు చేపట్టింది. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో మొత్తం 26 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 70 హాట్‌స్పాట్ ప్రాంతాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా వంటి నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని



పేర్కొంటూ, మైనర్ పిల్లలను పనుల్లో నిమగ్నం చేయడం, అక్రమ దత్తత లేదా మానవ రవాణా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అనుమానాస్పద సమాచారం ఉన్నవారు డయల్-100, ఏ హెచ్ టి యు నెంబర్ 8712680066 లేదా చైల్డ్‌లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు.

## కార్మికుల దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ

గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:మేడే సందర్భంగా పి.వై.ఎల్.గద్వాల జిల్లా అధ్యక్షుడు బిరెల్లి దానయ్య,చికాగో అమరవీరుల స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జమ్మిచేడు గ్రామంలో జెండా ఆవిష్కరణ,సభ నిర్వహించారు. కార్మికులకు కనీస వేతనం ?30,000, 8 గంటల పని దినం, భద్రత,కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటి అంశాలపై డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# నోబుల్ హై స్కూల్ విద్యార్థులను ఘనంగా సన్మానించిన అధికారులు



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:**
గద్వాల కలెక్టరేట్లో పదవ తరగతిలో సత్తా చాటిన నోబుల్ హైస్కూల్ విద్యార్థులను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి,మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా 600 మార్కులకు గాను హర్షవర్ధన్ 583 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు. అక్షిత (579),నిశాంత్ (578),రోహిత్ (577), నిశాంత్ గౌడ్ (572), నందు (571),మంజుల (569),లాలిత్య రెడ్డి (565),రవి (563),పవన్ (563) ఉత్తమ ఫలితాలు సాధించి ప్రశంసలు అందుకున్నారు.విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో మరింత శ్రద్ధగా చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.ఉన్నత విద్య ద్వారా తమ తల్లిదండ్రులు,పాఠశాల, గ్రామం మరియు గద్వాల ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల కృషి,ఉపాధ్యాయుల మార్గదర్శకతతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని అధికారులు అభినందించారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో మే డే ర్యాలీ



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 01:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ,ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మానవ శ్రమను లాభాల కింద కొలుస్తున్నంత కాలం మే డే ముగియదు అని పేర్కొన్నారు.ఎనిమిది గంటల పని దినం,కార్మిక హక్కులు కోల్పోతున్నాయని,నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలనాయకులు,కార్మికులు పాల్గొన్నారు.కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయు పిలుపునిచ్చింది.

# ప్రజా పాలన ప్రగతి సమీక్షకు వేదిక సిద్ధం

## -- మే 2న నియోజకవర్గ స్థాయి సమావేశం

**మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 2న మహబూబ్‌నగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డీఆర్డీఓ నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. అప్పనపల్లి బృందావన్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితర ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నారు.ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు

నారాయణపేట ప్రతినిధి మే 01 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో 140 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిపారు.కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో 140 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా రెవెన్యూ మరియు అదనపు కలెక్టర్ ఎస్ శ్రీను ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు అని అన్నారు.

కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు .
ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్న అన్నారు నారాయణపేట జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా జిల్లాలో వివాహ కానుక, ప్రసూతి సాయం సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణాలకు తదితర క్లాయములకు ఈ ఆర్థిక సంవత్సరంలో 36 కోట్ల రూపాయలు మంజూరు చేయడమైనదని తెలిపారు నారాయణపేట జిల్లాలో అర్హులైన కార్మికులు తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నందు బివో సి కార్డు 110 రూపాయలు మీ సేవలో చెల్లించి పొందాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ , ప్లంబర్,పెయింటింగ్ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు .భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు అర్హులైన వారికి కంప్యూటర్ కోర్సులు చేయిస్తు నృమని ద్రవీకరణ పత్రాలు అందిస్తున్నామని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య నివేదికలు కార్మికులను అందజేస్తున్నమని తెలిపారు .లేబర్ కార్యాలయం నుండి అందుతున్న ఈ పథకాలను అరులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘటిత కార్మికులు ఈ శ్రమ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ శ్రామ్ కార్డును పొందాలన్నారు .ఈ శ్రామ్ గుర్తింపు కార్డు పొందిన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ అందిస్తామని తెలిపారు .సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్రం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న పథకాలాల ప్రయోజనాలను పెంచాలని కోరారు.

వివాహ కానుకకు లక్ష రూపాయలు, ప్రసూతి సాయం లక్ష రూపాయలకు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో లెబర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ తిలక్ నారాయణపేట జిల్లా తుఫాన్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటరాములు ,జిల్లా కార్యదర్శి బాలకృష్ణ ,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అనుమంతు ,కోశాధికారి సాయిలు కార్మిక సంఘం నాయకులు సోఫీ మజార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా రెవెన్యూ మరియు అదనపు కలెక్టర్ ఎస్ శ్రీను ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు.కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు అని



అన్నారు. కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు .
ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్న అన్నారు
.
నారాయణపేట జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ మరియు ఇతర కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా జిల్లాలో వివాహ కానుక, ప్రసూతి సాయం సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణాలకు తదితర క్లాయములకు ఈ ఆర్థిక సంవత్సరంలో 36 కోట్ల రూపాయలు మంజూరు చేయడమైనదని తెలిపారు నారాయణపేట జిల్లాలో అర్హులైన కార్మికులు తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నందు బివో సి కార్డు 110 రూపాయలు మీ సేవలో చెల్లించి పొందాలని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ , ప్లంబర్,పెయింటింగ్ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు .భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు అర్హులైన వారికి కంప్యూటర్ కోర్సులు చేయిస్తు నృమని ద్రవీకరణ పత్రాలు అందిస్తున్నామని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య నివేదికలు కార్మికులను అందజేస్తున్నమని తెలిపారు .లేబర్ కార్యాలయం నుండి అందుతున్న ఈ పథకాలను అరులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘటిత కార్మికులు ఈ శ్రమ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ శ్రామ్ కార్డును పొందాలన్నారు .
ఈ శ్రామ్ గుర్తింపు కార్డు పొందిన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ అందిస్తామని తెలిపారు .సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్రం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న పథకాలాల ప్రయోజనాలను పెంచాలని కోరారు.

వివాహ కానుకకు లక్ష రూపాయలు, ప్రసూతి సాయం లక్ష రూపాయలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెబర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ తిలక్ నారాయణపేట జిల్లా తుఫాన్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటరాములు ,జిల్లా కార్యదర్శి బాలకృష్ణ ,తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అనుమంతు ,కోశాధికారి సాయిలు కార్మిక సంఘం నాయకులు సోఫీ మజార్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**ఎస్పీ డాక్టర్ వినీత్.**

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం.**

**నారాయణపేట ప్రతినిధి మే 01 (ప్రజా జ్యోతి)**
శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ… 30 పోలీస్ ఆక్ట్ మే 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకుని అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.




## పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండ

**-- జడ్చర్లలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



**జడ్చర్ల, మే 1 ( ప్రజా జ్యోతి )**
పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను జడ్చర్ల మండలంలో శుక్రవారం పంపిణీ చేశారు. శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా 26వ వార్డుకు చెందిన మోటిమల మాధవి – – నరసింహులు దంపతులకు కల్యాణ లక్ష్మి చెక్కును మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింలు అందజేశారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్ రావు, ఆలూరి సర్పంచ్ లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క వెంకటేశం, నిత్యానందం, అశోక్ యాదవ్, యాదయ్య, కౌన్సిలర్ కుమ్మరి రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మీనాజోద్దీన్, ఎర్ర ఆనంద్, అనుప కృష్ణయ్య, లక్ష్మణ్, కాజా అల్లిమోద్దీన్, తుంగ రఘు, రమేష్, భాస్కర్ రెడ్డి, యాకుబ్, వనం కృష్ణయ్య, చాగంటి రఘు, బత్తుల బాలు, నక్క రాఘవేందర్, రాంప్రసాద్, అనంత కిషన్, శ్రీకాంత్, మమ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## జడ్చర్లలో ఘనంగా మేడే వేడుకలు

**-- సిఐటియు జెండా ఆవిష్కరణ, కార్మికుల ర్యాలీ**

జడ్చర్ల, మే 1 ( ప్రజా జ్యోతి ) 140వ మేడే సందర్భంగా జడ్చర్లలో మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కావేరమ్మపేట, బాదేపల్లి మున్సిపల్ కార్యాలయాల వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించగా, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడుగు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చికాగో హే మార్కెట్ అమరవీరుల త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కార్మిక చట్టాలను బలహీనపరుస్తున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి నేతాజీ చౌరస్తా వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలతో మేడే ఉత్సాహాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఇక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఏర్పాటు చేసిన మేడే విందు భోజనంలో కార్మికులు పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## (టి యు సి ఐ)ఆధ్వర్యంలో మేడే

**నారాయణపేట ప్రతినిధి మే 01 (ప్రజా జ్యోతి)**
జెండా ఆవిష్కరణ చేసిన కెంచి నారాయణ (టి యు సి ఐ) కార్మిక సంఘం జిల్లా నాయకులు,ముఖ్య వక్తగా ఆలేనూర్ రామకృష్ణ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ టౌన్ సీనియర్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర టి యు సి ఐ మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. దీనికి నజీర్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ టౌన్ నాయకుడు అధ్యక్షత వహించారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి, కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి. కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచీకరణ ,ప్రైవేటీకరణ, సరళీకరణ తదితర పోతాను ఆర్థిక విధానాలతో కార్మిక వర్గం ఉపాధి కోల్పోతుందన్నారు. కార్మిక వర్గానికి ఉపాధి కల్పించడానికి నూతన పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలో ప్రారంభించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కె. కాశీనాథ్ ఖజ× జిల్లా ఉపాధ్యక్షులు, సీపీఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ పార్టీ టౌన్ నాయకులు మంజూర్, నజీర్ అహ్మద్, పృథ్వీరాజ్, గోవిందు, చేనేత కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు నాగేందర్, చేనేత కార్మిక సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు



# ఖాజీపూర్‌లో సంచలన హత్య కేసు ఛేదన

## పథకం ప్రకారం హత్య చేసిన నిందితుడు అరెస్ట్ -- డీఎస్పీ నల్లపు లింగయ్య

**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే01**
:నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ఇటీవల సంచలనం రేపిన హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని డీఎస్పీ నల్లపు లింగయ్య మద్దూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వెల్లడించారు.

ఈ నెల 27వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో గ్రామ శివారులోని తన పొలం వద్ద కొత్తగా నిర్మిస్తున్న కోళ్ల షెడ్డు దగ్గర ఉన్న హైమద్ ఏ అహ్మద్ (42)ను అతని సడ్డకుడు మహమ్మద్ ఖాజా ఏ చేట్టుకింది ఖాజా (33) పథకం ప్రకారం దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు.మృతుడి భార్యపై అనుచిత కోరికలు పెట్టడం, ఆమె నిరాకరించడం, అలాగే రూ.5 లక్షలు అప్పుగా ఇవ్వమని అడగగా తిరస్కరించడంతో ఇరువురి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని, ఈ కక్షతోనే నిందితుడు హత్యకు పథకం రచించినట్లు విచారణలో తేలిందని డీఎస్పీ తెలిపారు.ఘటన రోజు మృతుడు ఒంటరిగా ఉన్న సమయాన్ని గమనించిన నిందితుడు ముందుగా మాట్లాడి, అనంతరం దాడి చేసి కింద పడగొట్టి, సిమెంట్ పెళ్లా, రాళ్లతో తల, ముఖంపై తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితుడు బైక్‌పై పరారయ్యాడు.ఈ ఘటనపై క్రైమ్ నెం.110/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విచారణలో నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితుడి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, సెల్ ఫోన్,




రక్తపు మరకలున్న బట్టలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారి ఆదేశాల మేరకు డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఇంచార్జి ఎస్సై విజయ్ భాస్కర్,కోస్గి ఎస్ఐ బాలరాజు,డబ్ల్యూ ఎస్ ఐ రేవతీ, ఏఎస్ఐ బాలయ్య,హెడ్ కానిస్టేబుల్ పెంటయ్యా,గోపాల్,పిసి లు పుల్చా నాయక్,నాగ మల్లయ్య,రవీందర్,సీసీఎస్ పిసి లురాఘవేందర్ రెడ్డి,శశి గౌడ్,ఆశ్రప్ అలీ,
నరసింహులు,గణేష్ లను డిఎస్పీ నల్లపు లింగయ్య అభినందించి త్వరలో ఎస్పీ చేత రివార్డు అందించడం జరుగుతుందని తెలిపారు.పోలీసుల పనితీరును గ్రామ ప్రజలు అభినందించారు. త్వరలో వారికి ఎస్పీ చేత రివార్డులు అందజేయనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

**నాగర్ కర్నూల్ మే 1( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాగర్కర్నూల్ నందు నిర్వహించిన 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ దేవ సాయం విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తు 10 వ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులైన భార్త దిలీప్ 571 మార్కులు (బిజినపల్లి బాలుర వసతి గృహం). నికిల్ గౌడ్ 569 మార్కులు (కొల్లాపూర్‌గా బాలుర వసతి గృహం)గా సింధూజ 569 మార్కులు( అచ్చంపేట బాలికల వసతి గృహం ), మరియు వర్షితా శ్రీ 567 మార్కులు (కొల్లాపూర్ బాలికల వసతి గృహం) అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ దేవ సహాయం అభినందించారు. వసతి గృహాల్లో ఉంటూ అత్యుత్తమ మార్కులు సాధించి వసతి గృహల కీర్తిని పెంచారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించడానికి పేదరికం అడ్డు రాదని ఈ విజయం ద్వారా భవిష్యత్ విద్యార్థులకు స్ఫూర్తిని రగిలించారని జిల్లా షెడ్యూల్డ్



కులాల అభివృద్ధి అధికారి శ్రీ కజ్జం ఉమాపతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ పాండు నాయక్ గారు,సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి కవిత , ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి



**గద్వాల ప్రజా జ్యోతి మే 01:**
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఐఎఫ్‌టీయూ జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్,గంజిపేట, వెంకటంపల్లి,జమ్మిచేడు, ఏల్కూరు ప్రాంతాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ గంజిపేట కోళ్ల ఆంజనేయులు సుత్తి-కొడవలి జెండాను ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ 1886మే1ను కార్మిక పోరాట దినంగా గుర్తుచేసి,కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను దెబ్బతీస్తోందని విమర్శించారు.మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగాఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివరాజు,గణేష్, వెంకటేశు,నరసింహులు, రంగస్వామి,నరేష్, రిత్విక్,సాత్విక్, కురుమన్న,అంజి, ప్రభాకర్,నాగరాజ్, ఆంజనేయులు, రామకృష్ణ,సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు సిఐటియు జెండాను హమాలీ సంఘం అధ్యక్షులు మండ్ల పుల్లయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ,సిఐటియు మండల కార్యదర్శి బాల గౌడ్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి,సిఐటియు నాయకులు ఆశన్న,బాలకృష్ణ చారి,హమాలీ నాయకులు శ్రీను, ఈశ్వరయ్య, వీరబాబు, వెంకటేష్, బాలపీర్, కృష్ణయ్య, రాముడు, నాగశేషి, కెవిపిఎస్ నాయకులు మురళీ, శరత్, రాము వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఆరోగ్యానికి తొలి అడుగు

## -- “బాల భరోసా”లో భాగంగా వైకల్యాల గుర్తింపుపై ప్రత్యేక శిబిరం

మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, బాలల భద్రత--రక్షణ “సే నో టూ డ్రగ్స్” వెల్ఫేర్ వీక్ సందర్భంగా, “బాల భరోసా” కింద శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ద్వారా రిఫరల్స్ ఉన్న అంగన్వాడీ చిన్నారులను మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లోని డి ఈ ఐ సీ కేంద్రానికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లల ఎదుగుదలను గమనించడం ఎంతో కీలకమని, ఏవైనా లోపాలు గమనిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రారంభ దశలో సరైన చికిత్స అందిస్తే వైకల్యాలను అధిగమించవచ్చని తెలిపారు.ఈ శిబిరంలో ఆర్బీఎస్కే బృందం, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, పోషణ్ బృందం కలిసి చిన్నారుల ఆరోగ్య స్థితిపై సమగ్ర అంచనాలు నిర్వహించారు. ఈ ఎన్ టీ, ఆర్థోపెడిక్స్ సహా వివిధ పీడియాట్రిక్ విభాగాల నిపుణులు పాల్గొని వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.




# నంచర్ల గేట్ వద్ద మూడు బైక్‌లు ఢీ, పలువురికి గాయాలు


**మహమ్మదాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ):**
మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ వద్ద మరోసారి ప్రమాద ఘంటిక మోగింది. ఒకేసారి మూడు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం జులాపల్లి నుండి ఒక బైక్, నంచర్ల వైపు నుండి మరో బైక్, మహబూబ్‌నగర్ నుండి వస్తున్న ఇంకో బైక్ ఒకేసారి గేట్ సమీపంలో ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో కోస్గి మండలం సూరాయపల్లి గ్రామానికి చెందిన మురళికి వెన్నుపూస, కుడిచేయి, కుడికాలు గాయాలు కాగా, కేశవ్‌కు శరీరంలోని పలు భాగాల్లో గాయాలయ్యాయి. మహమ్మదాబాద్ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన రాజు, దేవిబాయి కూడా గాయపడ్డారు.

సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నంచర్ల గేట్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు నివారించాలంటే ప్రమాద ప్రదేశాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



# ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

– మేడే వేడుకల్లో సంక్షేమ హామీల వెల్లడి



మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డిపోలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. కార్మికులకు 11 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించినట్లు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై మంత్రులు, అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలకు పచ్చజెండా ఊపినట్లు పేర్కొంటూ, బకాయిల చెల్లింపులు, పెండింగ్‌లో ఉన్న పీఎస్, సీసీఎస్ బకాయిల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. 2021--2025 వేతన సవరణ బకాయిలను కూడా చెల్లించేందుకు అంగీకరించారని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేయడం, మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి పార్షవర్ధన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బి. మధుసూదన్ రెడ్డి, కోశాధికారి రాజేందర్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు రాములు యాదవ్, రామ్మోహన్, విజయ్ బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డీసీసీ అధ్యక్షులు మరియు నాయకులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విద్యుత్ 327 యూనియన్, మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన మేడే వేడుకల్లో కూడా పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమక్షంలో బుద్ధ పూర్ణిమ వేడుకలు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)మే 01:**
కర్నూలు జిల్లా కేంద్రంలోని మహారాజ్ లా అసోసియేట్స్ కార్యాలయంలో బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.చంద్రుడు, సీనియర్ న్యాయవాది వై.జయరాజు,మాజీ జనరల్ సెక్రటరీ బి.ఎస్. రవికాంత్ ప్రసాద్, సీనియర్ న్యాయవాది డానియల్ సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా బి.చంద్రుడు మాట్లాడుతూ బుద్ధుని బోధనలు ఆచరణీయం కావాలని, ప్రపంచ శాంతి కోసం బౌద్ధ ధర్మాన్ని పాటించాలని సూచించారు.వై. జయరాజు మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడడంలో బౌద్ధమతం గొప్పదని,భారతదేశంలో పుట్టిన ఈ ధర్మాన్ని అందరూ అనుసరించాలని పేర్కొన్నారు.బి.ఎస్. రవికాంత్ ప్రసాద్ బౌద్ధ ధర్మం శాంతి,సహనాన్ని బోధిస్తుందని తెలిపారు.న్యాయవాది సురేష్ మహారాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్.డేనియల్,మహేష్, ఈరన్న,జగదీష్,సాతర్ల రాజేష్ బాబు,జయంతి, సాంసన్,ఈరపోగు రాజేష్,రాజేంద్ర, మహేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవం వేడుకలతో వీపనగండ్లలో ఎర్రజెండల వెల్లువ

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్య ఉద్యమాలు చేయాలి.**
**సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి.**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం జెండాను సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, మాందాపురం నరసింహ ఎగురవేశారు.ఈ సందర్భంగా సిపిఎం మే డే ఉత్సవాల సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని గంటల తగ్గింపు కోసం, శ్రమకు తగ్గ వేతనం గౌరవం ఇవ్వాలని ఆనాటి పోరాట గుర్తుగా మేడే ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని. శ్రామిక జనులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుండి కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా కొత్త చట్టాలు తీసుకొచ్చి 8 గంటలనుండి 10 గంటల వరకు పనిచేయాలని చట్టం తీసుకురావడం, నల్ల వ్యవసాయ చట్టాలు తీసుకుని ఇలా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి విధానాలపై మేడే స్ఫూర్తితో కార్మిక కర్షకులు అందరు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్, వెంకన్న గౌడ్, నక్క ఆంజనేయులు లక్ష్మణ్, రామకృష్ణ,నవీన్, రామన్ గౌడ్, నరసింహ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఘన సన్మానం



**మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో):**
నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివని 40వ డివిజన్ కార్పొరేటర్ సీ.బీ.శ్రీ పూజిత అన్నారు. మేడే సందర్భంగా శుక్రవారం 40వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో పలువురు మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండనక, పగలనక మున్సిపల్ కార్మికులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. వారి కృషి వల్లనే నగరం పరిశుభ్రంగా నిలుస్తోందని కొనియాడారు.మున్సిపల్ కార్మికులను సన్మానించడం గౌరవంగా భావిస్తున్నానని, డివిజన్ పరిధిలోని కార్మికులకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలి

**– పారదర్శకంగా కార్డుల మంజూరుకు ఫెడరేషన్ డిమాండ్**

మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కో కన్వీనర్ డాక్టర్ బండి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌లో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

సమాచార శాఖ అధికారులు అక్రిడిటేషన్ కార్డుల జారీలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా వృత్తిపై ఆధారపడిన ప్రతి జర్నలిస్టుకు కార్డు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు నెల రోజుల పాటు బస్సు పాస్ సౌకర్యం కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు.

సీనియర్ జర్నలిస్టు మంగళగిరి యాదగిరి మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డు ప్రతి జర్నలిస్టు హక్కు అని స్పష్టం చేశారు. ఆర్ఎన్ఐ/పీఆర్జీఐ నెంబర్ కలిగిన ప్రతి పత్రికకు కార్డులు ఇవ్వాలని, అవసరమైతే సంబంధిత జీవోను సవరించాలని సూచించారు. పాత కార్డులకు ఆమోదం తెలిపి, నూతనంగా వృత్తిలోకి వచ్చే వారికి నిబంధనలు వర్తింపజేయాలని అభిప్రాయపడ్డారు.

ఫెడరేషన్ ఫౌండర్ మెంబర్, జిల్లా కోశాధికారి ఏముల నర్సిములు మాట్లాడుతూ సమాచార శాఖ అధికారులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు మహ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మీడియా సంక్షోభంలో ఉందని, దేశంలో పత్రికా స్వేచ్ఛ తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్ మోయిజ్, సీనియర్ నాయకులు ఎండి రఫీ, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ప్రతినిధులు రమాకాంత్ రెడ్డి, ఎల్. నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సుకుమార్, మ్యాతరి దాసు, దిలీప్ కుమార్, చందు, మిట్టమీది బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షుడి రాజీనామాకు ఆమోదం

జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వాకిట అశోక్ కుమార్ రాజీనామాను జిల్లా కమిటీ ఆమోదించింది. గత నెల 22న జరిగిన సమావేశంలో ఆయన పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే నూతన అధ్యక్షుడిని నియమించనున్నట్లు తెలిపారు. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ, కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ప్రారంభించారు.




## తుడుకుర్తిలో వేసవి ఖోఖో క్రీడా శిక్షణ శిబిరం



**నాగర్ కర్నూల్ :మే 01 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మండలం తుడుకుర్తి గ్రామంలోశుక్రవారం వేసవి ఖో ఖో క్రీడా శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ లక్ష్మీ కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రరాభించారు.ఉపసర్పంచ్ టమాటల వెంకటయ్య,మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.అనంతరం ఖో ఖో పోలుకు పూజలు నిర్వహించి శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం క్రీడాకాలను ఉద్దేశించి సర్పంచ్ లక్ష్మీ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో యువకులు,బాలురు బాలికలు ఈ కోకో శిబిరాన్ని వినియోగించుకొని మీ క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుకొని రాబోయే కాలంలో మన పాఠశాలకు గ్రామానికి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ శిబిరంలో 35 మంది బాలురు 18 మంది బాలికలు పాల్గొన్నారని ఖో ఖో క్రీడా శిక్షణ శిబిరం కోచ్ సామ రమేష్ తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా మే డే



## -పతాకాన్ని అవిష్కరించిన బాల నర్సింహా

**నాగర్ కర్నూల్ : మే 01 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోమే డే ను ఘనంగా జరుపుకున్నారు. సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల్ నర్సింహా మే డే పతాకాన్ని ఎగురవేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే డే అనేది ప్రపంచకార్మిక వర్గానికి స్ఫూర్తి అని ప్రపంచంలోనే ఆనాడు వెట్టిచాకిరి,బానిసత్వం,ఫ్యూడల్ వ్యవస్థ ఉన్న ఆ రోజుల్లోనే అమెరికా దేశంలో చికాగో పట్టణంలో కార్మికులు కష్టజీవులు యంత్రాలుగా పని చేసుకున్న రోజుల్లో మాకు పని సమయం ఎనిమిది గంటల కావాలని భార్యా పిల్లలను కూడ చూసుకోలేని పరిస్థితులుఉన్నాయని ఆనాడు యజమాన్యానికి కార్మికులు నోటీసులు ఇచ్చి కనీస వేతనం డిమాండ్ చేస్తే అమెరికా ప్రభుత్వం ఒప్పుకోనందున కార్మికులు మొత్తం పరిశ్రమలు బంద్ పెట్టి రోడ్ల మీదకు వచ్చి లక్షలాదిమంది ఆందోళనకు దిగిన సందర్భంగా అమెరికా రాక్షస ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి కార్మికుల్ని లక్షలాదిమందిని హత మార్చిన సంఘటన చికాగో నగరంలో జరిగిందిని ఆనాడు కార్మికులు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి నినాదం ఇస్తే ఈనాడు ఆనాటి ఎర్ర జెండా రక్త మడుగులో ఎగిరేసిన జెండానే ఈనాడు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు కార్మికుల ఎర్రజెండ అని కొనియాడారు.ఎనిమిది గంటల పని దినం ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు చేసి సాధించుకున్నారని నేడు భారతదేశంలో ఎనిమిది గంటల



పనిదినం 12 గంటల పని దినం కొరకు కేంద్ర బిజెపి ప్రభుత్వం వచ్చినతర్వాత కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని అన్నాయి. ఈ దేశాన్ని కాపాడుకునే బాధ్యత కార్మికులు, యువతపై ఉందన్నారు.అనంతరం ఏఐటియుసిజిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ర్మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు అగత్యాలు, హత్యలు,హింస పెరిగిందని మోడీ ప్రభుత్వం బిజెపి బ్రిటిష్ పాలనకు రెట్టింపుగా పనిచేసే పరిస్థితి కనపడుతున్నానని మహిళల రక్షణలో ప్రభుత్వం విఫలమైందని బేటి బచావో-బేటి పడావో మాటలకే పరిమితం అయిందని ఇది చేతగాని ప్రభుత్వమని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి,సిపిఐ కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య,టౌన్ కార్యదర్శి కొత్త రామస్వామి, వంకేశ్వరం శ్రీనివాసులు,ఏఐటియుసి నాయకులు దాంగట్ల వెంకటస్వామి,గొర్ల సత్యం,సింగోటం,
తదితరులు పాల్గొన్నారు,

## కార్మిక దినోత్సవం సందర్భంగా అమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్**
**గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి**



**చిన్నంబావి, మే 1 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మీఎ ఋఎ) సందర్భంగా అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ నాడు కార్మికులు 8 గంటల పని విధానం అమలు కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా తమ రక్తాన్ని చిందించి చేసిన విరోచిత పోరాటాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పనికి తగ్గ వేతనం ఉండాలని, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు బాసటగా నిలవాలని గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. గ్రామాన్ని ప్రతి రోజూ శుభ్రంగా ఉంచుతూ సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల కృషిని గుర్తిస్తూ, వారిని గౌరవిస్తూ శాలువాలతో సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు మహేశ్వరమ్మ సత్యారెడ్డి, బండారు దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, సుకుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించాలి

## పాతర్ చెడు గ్రామ వీరాంజనేయ జాతర ఉత్సవాలలో మంత్రి వాకిటి శ్రీహరి

**నర్వ , మే 1 ప్రజా జ్యోతి**

గ్రామాలలో ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రీడాలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు శుక్రవారం నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్చేడు గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ విరాంజనేయ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి, ఈ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా , రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడిన గ్రామంలో మంగళవాయిద్యాల నడుమ స్వామివారిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో అర్చనలు, హోమాలు నిర్వహించారు. మంత్రి స్వయంగా పూజల్లో పాల్గొని ప్రజల శాంతి, సుభిక్షాల కోసం ప్రార్థనలు చేశారు. జాతర సందర్భంగా నిర్వహించిన ఎద్దుల గిరుక పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని పోటీలను రసవత్తరంగా మార్చగా, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూపాయలు10,000ను గ్రామ సర్పంచ్ లింగమ్మ మన్యం అందించగా, రెండో బహుమతి ?5,000 చెన్నప్ప, మూడో బహుమతి ?3,000 లక్ష్మీనర్సింహా అందించారు. రాత్రి జరిగిన రథోత్సవం జాతరలో



ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యుద్దీపాల అలంకరణల మధ్య స్వామివారి రథాన్ని గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించగా జై హనుమాన్ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. భజనలు, హరినామ సంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉద్ధృతమైంది. గ్రామ ప్రజలంతా ఏకమై భక్తి శ్రద్ధలతో జాతరను విజయవంతం చేయడం మండలంలోని ఈ గ్రామములో ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిగింది ఈ ఉత్సవాలను తెలుగించేందుకు మండల్ లో నా గ్రామాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి స్థానికులు విజాతరకు వచ్చి పాల్గొన్నారు

## అదనపు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన భరోసా కోఆర్డినేటర్

**ప్రతి చిన్నారి సురక్షితం కావాలి బాలికల భద్రతపై అప్రమత్తత పెంచాలి**

**వనపర్తి,మే 1**

వనపర్తి జిల్లా భరోసా కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) రాజేష్ మీనాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన జిల్లాలో బాలలపై జరుగుతున్న పోక్సో నేరాల కేసుల వివరాలు భరోస సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలలు, చిన్నపిల్లలు, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఫోక్సో కేసుల బాధిత బాలలకు, మహిళలకు భరోసా అంటే ధైర్యం నమ్మకం కలిగే విధంగా విధులు నిర్వహించి వారికి నమ్మకం కలిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఫోక్సో కేసులు నివారించేందుకు మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ సూచించారు.



## మన్యంకొండలో స్వామి దర్శనం

**ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు**

మహబూబ్‌నగర్, మే 1 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మన్యంకొండలో స్వయంభూగా వెలిసిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, అందరిపైనా స్వామివారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వాదం అందించి, తీర్థప్రసాదాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, మల్లు అనిల్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, మన్యంకొండ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

